క్లుప్తంగా

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ మండల పరిధిలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఐదో తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష కోసం అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రావత్ కృష్ణ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కులం, ఆదాయం, పుట్టినరోజు సర్టిఫికట్, ఆధార్‌కార్డు, పాస్‌ఫోటోతో పాటు రూ.100 రుసుముతో ఫిబ్రవరి 1వ తేదీలో ఇంటర్నెట్ సెంటర్‌లోకానీ పాఠశాల్లో ఏర్పాటు చేసిన సహాయం కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం సెల్: 9533363742 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు


రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ముక్తార్

పెద్దవూర : ప్రజా పంపిణీలో అవకతవకలకు పాల్పడిన నీమానాయక్‌తండా రేషన్ డీలర్ రమావత్ దేశ్యానాయక్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లయ్ డీటీ ముక్తార్ తెలిపారు. మంగళవారం పెద్దవూర మండలంలోని చలకుర్తి చౌకధరల దుకాణంలో తనిఖీ చేయగా 23.88 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో రేషన్ డీలర్‌పై 6ఏ కేసును నమోదు చేసినట్లు తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని డీలర్లు సక్రమంగా పంపిణీ చేయాలని, ఎలాంటి అవకతవలకు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినా, విక్రయించినా చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఆయన వెంట పెద్దవూర ఆర్ఐ హబీబ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని గాంధీనగర్‌లో దాసరి సతీష్–స్వప్నలకు చెందిన గుడిసె దగ్ధమైంది. అయితే వీరి కుమారుడు దాసరి సాత్విక్‌కు గాంధీ పార్క్ పాఠశాలలో 8వ తరగతి చదువుతుండగా మంగళవారం ఆ పాఠశాల ఉపాధ్యాయులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సాత్విక్‌కు పాఠశాలలో రూ.6వేలను ఆర్థిక సాయంగా అందించారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో పాఠశాల హెచ్ఎం కురువనాయక్, ఉపాధ్యాయులు ప్రవీణ్, రాంరెడ్డి, పార్వతి, నిర్మల, వెంకటర మణాచారి, ఎలిషా, రమేష్, పద్మ, సలీమా, సరిత, ర జిత, నిర్మల, సైదులు, వెంకన్న, జ్యోతి, సంధ్య, మధు, సౌమ్య, శ్రీనివాస్, కిరణ్, నాగమణి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దైద శ్రీనివాస్, సందీప్‌కుమార్, వెంకటి, ఆవినాష్, పవన్ పాల్గొన్నారు.

జర్నలిస్టు హత్య దారుణం

మిర్యాలగూడ టౌన్ : చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జర్నలిస్టును అతికిరాతంగా హత్య చేయడం దారుణమని తెలంగాణ మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి, అక్రమాలను వెలికి తీసే జర్నలిస్టులు, న్యాయం కోసం పోరాడే న్యాయవాదులను అతిదారుణంగా హత్యలు చేస్తున్నారన్నారు. జర్నలిస్ట్ హత్యను ఆయన తీవ్రంగా ఖండించారు. హత్యను ఖండించిన వారిలో ఖాజా హామీదుద్దీన్, ఎండీ అస్లాం, రంగా శ్రీనివాస్, కలిమెల నాగయ్య, వెంకన్న, మట్టయ్య, మట్టయ్య, శ్రీనివాస్‌రావు, వెంకటయ్య, అయ్యూబ్, ఖాజానాజీముద్దీన్, మందా సైదులు, రమేష్, లక్ష్మణ్ యా ద వ్, జి మహేష్, జయరాజు, రామకృష్ణ, బా లాజీ రావు, మహేష్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

అష్టలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న మహిళలు

మిర్యాలగూడ టౌన్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీసాయిదత్తాశ్రమంలో మంగళవారం అష్టలక్ష్మి రంగనాథుల సింహాసనం పాశురం పూజలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, శ్రీనివాసబాబు, విక్రమ్, పద్మ, భవాని, పాల్గొన్నారు.

ఆశయం ఘనం.. ఆచరణ శూన్యం

- అస్తవ్యస్తంగా డంపింగ్ యార్డు నిర్వహణ
- చెత్తను వేరు చేయని సిబ్బంది
- వర్మికంపోస్టు ఎరువు తయారీ బంద్


కొండమల్లేపల్లి శివారులోని డంపింగ్ యార్డులో చెత్తను తగులబెడుతున్న దృశ్యం


యార్డులో ఇష్టారీతిన చెత్తాచెదారం

కొండమల్లేపల్లి : పట్టణంలో సేకరించిన చెత్త నుంచి తడి, పొడి చెత్తను వేరు చేస్తూ రైతుకు అవసరమయ్యే వర్మికంపోస్టు ఎరువులను తయారు చేసే ఉద్దేశంతో పచ్చర్లబావి సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు వినియోగం అస్తవ్యస్తంగా తయారైంది. గత ప్రభుత్వం సుమారు రూ.14లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డు ఏర్పాటు చేయగా అప్పటి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ 2022లో ప్రారంభించారు. కానీ యార్డు నిర్వహణ సక్రమంగా లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వర్మికంపోస్టు తయారీ మాత్రం చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

సక్రమంగా లేని డంపింగ్‌యార్డు నిర్వహణ

రోడ్డుపై చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఒకే చోట డంపింగ్ చేసి వాటి నుంచి తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి రైతులకు ఉపయోగపడే కంపోస్టు ఎరువులను తయారు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే గ్రామపంచాయతీ కార్మికులు మాత్రం ఈ డంపింగ్‌యార్డులను తమ ఇష్టమొచ్చినట్లు వినియోగిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో వీధుల్లో నుంచి సేకరించిన చెత్తను ఈ డంపింగ్‌యార్డుకు తీసుకొచ్చి క్రమ పద్ధతి పాటించకుండా ఎక్కడ పడితే అక్కడ చెత్తను పోసి వాటిని నిర్వీర్యం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్మికులు సేకరించిన ఈ చెత్తలో ప్లాస్టిక్ కవర్లు, గాజు సీసాలు, పేపర్ కాటన్లు వీటన్నింటిని వేటికి వాటిని వేరు చేసి వాటికి కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో వేయాల్సి ఉంటుంది. కానీ పంచాయతీ కార్మికులు తమ ఇష్టానుసారం డంపియార్డులో చెత్తను పోసి చేతులు దులపుకుంటున్నారు. సంబంధిత అధికారుల నిర్వాహణ లోపంతోనే కార్మికులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్మికులు చెత్తను కుప్పగా పోసి వాటిని ఎక్కడపడితే అక్కడ తగలబెట్టడం వల్ల వాటి నుంచి విడుదలయ్యే కాలుష్యం గాలిలో కలిసి జలుబు, దగ్గు లాంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి రైతులకు ఉపయోగపడే కంపోస్టు ఎరువులను తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రణాళిక రూపొందిస్తాం

కొండమల్లేపల్లి నాలుగు రోడ్ల కూడలి కావడంతో చెత్త సేకరణ ఎక్కువగా ఉంటుంది. పంచాయతీ కార్మికులు యార్డులో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసి తగలబెడుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. వాస్తవానికి సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి రైతులకు ఉపయోగపడే కంపోస్టు ఎరువులను తయారు చేయాల్సి ఉంది. కాని సరైన కార్మిక సిబ్బంది లేక సాధ్య కావడం లేదు. డంపింగ్‌యార్డులలో ప్రత్యేక కార్మికులను పెట్టి రైతులకు ఉపయోగపడే కంపోస్టు ఎరువులను తయారు చేయడానికి ప్రణాళి రూపొందిస్తాం.



– బాలరాజురెడ్డి, ఎంపీడీఓ, కొండమల్లేపల్లి

ఆదర్శ ఉన్నత పాఠశాలకు పూర్వవైభవం తేవాలి


సమావేశంలో మాట్లాడుతున్న పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రిటైర్డ్ ఐజీ మురళి

నాగార్జునసాగర్ : ఆదర్శ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని పూర్వ విద్యార్థుల అసోషియేషన్ అధ్యక్షుడు రిటైర్డ్ ఐజీ మురళి అన్నారు. పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో పాఠశాల గదులకు రంగులు వేశారు. ఆ పనులను పరిశీలించేందుకు వచ్చిన పూర్వ విద్యార్థులంతా పాఠశాల ఆవరణలో తిరిగారు. పాఠశాలకు కావల్సిన వసతులు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగపడేవి ఇక్కడ లేనివాటి గురించి అడిగి తెలుసుకున్నారు. బాలికలకు, మహిళా ఉపాధ్యాయులకు టాయిలెట్స్ లేవని వారి దృష్టికి తీసుక వెళ్లగా వాటి నిర్మాణానికి అంచనాలను తయారు చేయాలని పూర్వ విద్యార్థి అయిన రిటైర్ ఎస్ఈ రామయ్యను కోరారు. పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు శేషు పదో తరగతి విద్యార్థులకు అభ్యసన కరదీపికలను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మురళీ మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో ప్రభుత్వ పాఠశాలలకు పేద విద్యార్థులే చదువుకునేందుకు వస్తున్నారని, వారికి అన్ని వసుతులు ఏర్పాటు చేయడంతో పాటు మంచి విద్యనందించేందుకు తమ తోడ్పాటు ఎల్లవేలలా ఉంటుందని తెలిపారు. ఈయనతో పాటు పూర్వ విద్యార్థులు అనంత రాములు, పురుషోత్తం, సుధాకర్, రామయ్య, రామదాసు, ఏడుకొండలు పాల్గొన్నారు.

108 వాహనం తనిఖీ


తనిఖీ చేస్తున్న జిల్లా డివిజన్ అధికారి మధు

హాలియా: అనుముల మండలానికి చెందిన 108 వాహనాన్ని మంగళవారం హాలియాలో నల్గొండ జిల్లా డివిజన్ అధికారి వై మధు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనంలో అత్యవసర పరికరాలు, వాటి పనితీరు సరిగ్గా ఉన్నాయా లేవా అనే విషయాన్ని పరిశీలించారు. అదే విధంగా అత్యవసర మందులు తదితర విషయాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేసి మాట్లాడారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో నూతనంగా సాగర్‌తో పాటు పెద్దవూర, త్రిపురారం మండలాలకు 108వాహనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 108 వాహనాలను ప్రజలకు అందుబాటులో ఉంచామని అత్యవసర సమయాల్లో వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సురేష్

హాలియా : తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం కెరియర్ గైడెన్స్, భారత రాజ్యాంగంపై ధర్మ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ముందుగా ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మ స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఇంచార్జ్ సుభాష్ మహారాజ్, జిల్లా కన్వీనర్ సురేష్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, భారత రాజ్యాంగం, డాక్టర్ విశారదన్ మహారాజ్ యొక్క ప్రయాణాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సంతోష్, సందీప్ తదితరులు ఉన్నారు.

విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలి

అడవిదేవులపల్లి : మండలంలో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి, పగలు తిరుగుతూ తాళాలు వేసిన ఇంటిని గుర్తించి చోరీలకు పాల్పడుతున్నందున విలువైన వస్తువులను జాగ్రత్తంగా ఉంచుకోవాలని అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్ ఒక ప్రకటనలో కోరారు. విలువైన వస్తువులు ఏమైనా ఉంటే ఊరు క్లేే సమయంలో బ్యాంకు లాకర్లల్లో భద్రపరుచుకోవాలన్నారు.

గిరిజన ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం ఎన్నిక


కృష్ణకాంత్‌నాయక్, అధ్యక్షుడు


పంతు నాయక్, ప్రధాన కార్యదర్శి

మిర్యాలగూడ : తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం దేవరకొండలోని బంజారా భవనలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీయూఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాణావత్ సైదులునాయక్, ఉపాధ్యక్షుడు మూడ్ తిరుపతినాయక్‌లు హాజరై ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా మిర్యాలగూడకు చెందిన కుర్ర కృష్ణకాంత్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా కెతావత్ పంతు నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామన్నారు. తమ ఎన్నిక ఎన్నికకు కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కెతావత్ గోవింద్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతిలాల్‌నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమానాయక్, టాక్రు, మల్లేష్, గిరి, మోతిలాల్, చందు, సురేందర్, కోటేష్, లక్కునాయక్, హరి, శంకర్‌నాయక్, తులసీ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న పాస్టర్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని నిరుపేదలకు విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. చలి తీవ్రంగా ఉన్నందున ఈ దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రమాబాయి, దీనమ్మ, రూతమ్మ, రాములు, వెంకటమ్మ, ఎలిషమ్మ, లాజర్, జ్ఞానమ్మ తదితరులున్నారు.

ఒత్తిడిని అధిగమిస్తూ ముందుకు సాగాలి


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న శేషు

కొండమల్లేపల్లి : విద్యార్థినులు విద్యనభస్యించే క్రమంలో ఒత్తిడిని అధిగమిస్తూ ముందుకు సాగాలని మానసిక నిపుణుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు సీహెచ్.శేషు సూచించారు. కొండమల్లేపల్లి పట్టణంలోని ఎస్సీ బాలికల పాఠశాల, కళాశాలలో విద్యార్థినులకు మానసిక ఒత్తిడి అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు తమకు అర్థం కాని అంశంపై భయం వీడి.. ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని, సందేహం ఉన్న టాపిక్‌ను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థినులు మంచి అంశాలపై ఆలోచనలు చేయాలన్నారు. ఈ సదస్సులో రామకృష్ణ, ప్రిన్సిపాల్ శౌరీలు, రమ, కవిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు


దామరచర్ల కేజీబీవీలో వంట గదిని పరిశీలిస్తున్న డీఈఓ

మిర్యాలగూడ : విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసే ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని డీఈఓ బొల్లారం భిక్షపతి హెచ్చరించారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ, వీర్లపాలెంలోని జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ బాలికలు నెల రోజులుగా అభ్యసనాలకు దూరంగా ఉన్నారని, అభ్యస, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, భోదనోపకరణాల ఆధారంగా తరగతి గదిలో అభ్యసన ప్రక్రియలు రూపొందించి పాఠ్యాంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వీర్లపాలెం జెడ్పీహెచ్ఎస్‌లో పాఠ్య ప్రణాళిక డైరీలను పరిశీలించి రాయని వారిని మందలించారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్, ప్రత్యేక అధికారి అరుణ, హెచ్ఎంలు పుష్పలత, శంకర్, పంతులు పాల్గొన్నారు.

స్టడీ చైర్స్ బహూకరణ


విద్యార్థులకు స్టడీ చైర్స్ అందజేస్తున్న డీవీఎన్ రెడ్డి బ్రదర్స్

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని జీహెచ్ఎం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెల్మగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దాచిరెడ్డి మాధవరెడ్డి జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు వారి కుమారులు డీవీఎన్‌రెడ్డి బ్రదర్స్ అందించిన స్టడీ చైర్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. పాఠశాల దశలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని నిరంతరం పాటుపడాలని పేర్కొన్నారు. అనంతరం దాతలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.వసంతకుమార్, జి.హిమవంత రెడ్డి, జి.రామకృష్ణారెడ్డి, గుంటుక రామాంజిరెడ్డి, వెంకటయ్య, సమత, శకుంతల, లెనిన్‌బాబు, అమ్మ ఆదర్శకమిటీ చైర్మన్ లక్ష్మీ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంపీవీ వైరస్‌పై అప్రమత్తంగా ఉండాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : హెచ్ఎంపీవీ వైరస్ అంత ప్రమాదం కానప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఏఆర్‌సీ గార్డెన్స్‌లో ఐఎంఏ మిర్యాలగూడ, ప్రభుత్వ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చైనాలో విస్తరిస్తున్న హెచ్ఎంపీవీ వైరస్ ప్రపంచాన్ని వణికిస్తుందని, కాని ఆ వైరస్ అంత ప్రమాదం కానప్పటికీ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్ఎంపీవీ వైరస్ మెల్లగా భారతదేశంలో విస్తరిస్తుందని మిర్యాలగూడ నియోజకవర్గంలో వ్యాప్తి చెందకుండా కట్టడి చేయాలన్నారు. పాఠశాలల్లో, హాస్టళ్లలో ఉండే అనారోగ్యానికి గురైన విద్యార్థులను గుర్తించి ఆస్పత్రికి తరలించి పరీక్షలు నిర్వహించాలన్నారు. చిన్నారుల్లో ఈ వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటున్నందున ఏమైనా లక్షణాలు కనిపిస్తే చిన్నారులను పాఠశాలకు పంపించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్, వైద్యులు, ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనకు రాజీలేని ఉద్యమాలు


నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వర్‌రావు జర్నలిస్టుల హక్కుల సాధనకు రాజీలేని ఉద్యమం చేశారని సీనియర్ జర్నలిస్టు ఖాజాహమీదుద్దీన్, వాడపల్లి రమేష్, సామాజిక కార్యకర్త డాక్టర్ జాడీ రాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నాగేశ్వర్ రావు వర్ధంతిని జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రెస్‌క్లబ్ ఏర్పాటయ్యేందుకు ప్రధాన కారణం అద్దంకి నాగేశ్వర్ రావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు మట్టయ్య, లక్ష్మణ్, వెంకటయ్య, శ్రీనివాస్‌రావు, జంగా లక్ష్మణ్, సాగర్, వెంకట్, ఉమామహేశ్వర్‌రెడ్డిలు ఉన్నారు.

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం


మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

వేములపల్లి (మాడుగులపల్లి) : గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉచితంగా వైద్యసేవలందించడం అభినందనీయమని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. మంగళవారం మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల గ్రామంలో న్యూజెరూసలేం మినిస్ట్రిస్ ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యాన్ని అందిస్తున్న న్యూజెరూసలేం మినిస్ట్రిస్ వ్యవసాస్థపకులు, పాస్టర్ రెవ తీగల జాన్‌శాస్త్రి ఆశయం గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మండలంలోని తోపుచర్ల, ఇసుకబావిగూడెం, సీత్యాతండా, గంధ్రవానిగూడెం, కుక్కడం తదితర గ్రామాలకు చెందిన సుమారు 500మంది పేదలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించగా అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవ జాన్‌శాస్త్రి, వైద్యులు రామచంద్ర, భరత్, మోనో్క్ష, శ్రీకాంత్, శ్రీధర్, స్వామి, సామ్యూల్, కుసుమ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్


బీమా చెక్కు అందజేస్తున్న రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి : పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన భూషరాజు సురేష్ బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉన్నాడు. కాగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో భూషరాజు సురేష్ మృతి చెందగా ఈ మేరకు పార్టీ సభ్యత్వం బీమా కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును మంగళవారం బాధిత కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేసాని లింగారెడ్డి, రావుల వెంకటేశ్వర్లు, వస్కుల కృష్ణయ్య, భూషరాజు సైదులు, వద్యబాలు, గుండాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపు


డిండి -దేవరకొండ రోడ్డులో బాపన్ కుంట వద్ద రక్షణ గోడ లేకుండా ఉన్న మూలమలుపు

డిండి : డిండి నుండి దేవరకొండకు వెళ్లే రోడ్డు మార్గ మధ్యలో బాపన్‌కుంట స్టేజీ సమీపంలో ఉన్న మూల మలుపు వద్ద బీటీ రోడ్డుకు బాపన్ కుంట చెరువు ఆనుకొని ఉండటంతో ప్రమాదకరంగా మారింది. ఈ మూల మలుపు వద్ద ఎలాంటి ప్రహరీ కాని ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఏపాటి ఆదమరిచినా వాహనం నేరుగా చెరువులోకి దూసుకెళ్లే ప్రమాదం పొంచి ఉంది. కానీ ప్రజాప్రతినిధులు, సంబంధితాధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రయాణికుల నుంచి బహిరంగాంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూలమలుపు వద్ద రక్షణ గోడ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, బుడిగవెంకటేష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, శివ, మనోహర్, అంజనేయులు, యాదయ్య, సుందర్, సోమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఐ

మిర్యాలగూడ అర్బన్ : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి అన్నారు. పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మంగళవారం ఆయన రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మోటార్ వెహికిల్ చట్టాలను వివరించారు. రోడ్డు భద్రతపై తీసుకోవాలసిన జాగ్రత్తలతో పాటు నియమాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ఒకే గ్రామానికి చెందిన ఇద్దరికి జెన్ కో ఉద్యోగాలు


బొడ్డుపల్లి చంద్రశేఖర్



తల్లి, సోదరుడితో మనీషా

కొండమల్లేపల్లి : మండలంలోని కొల్‌ముంతలపహాడ్‌కు చెందిన బొడ్డుపల్లి యాదయ్య, యాదమ్మ దంపతుల కుమారుడు చంద్రశేఖర్, అలాగే మంత్రియతండాకు చెందిన రమావత్ వస్రాం, శారద దంపతుల కుమార్తె మనీషాలు జెన్‌కో సంస్థలో ఏఈలుగా ఉద్యోగాలు సాధించారు. ఒకే గ్రామపంచాయతికీ చెందిన ఇద్దరు ఒకే ప్రభుత్వ విభాగంలో ఉద్యోగం సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఇరువురిని అభినందించారు.

కనీస వేతనాలు అమలు చేయాలని ధర్నా

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లకు సూపర్‌వైజర్లుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. మెనూ చార్జీలు పెంచాలన్నారు. అనంతరం ఏఓ మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పబ్బు వీరస్వామి, కే.ఎస్.రెడ్డి, ఎం.శాంత కుమారి, విజయ, అంజలి పాల్గొన్నారు.